

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in


# సామాజిక సంబంధాలు-సమైక్య జీవన సంస్కృతి: కథల విశ్లేషణ


డా॥ఆర్.కుసుమ కుమారి,
ఎం.ఎ; ఎం.ఫిల్; పిహెచ్.డి; డి.లిట్ (గోల్డ్ మెడలిస్ట్)
తెలుగు సహాయ ఆచార్యులు (HOD),
డా॥వి.యస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ &పి.జి.కళాశాల(స్వ)
విశాఖపట్నం,


**పరిచయం:**

**సామాజిక సంబంధాలు-సమైక్య జీవన వైవిధ్యం-'నల్లమేక' (ఆంధ్రపత్రిక, వారపత్రిక, అక్టోబర్ 1958)**

'కాదేదీ కవితకనర్హ' మన్నాడు శ్రీశ్రీ. అది రావిశాస్త్రికి స్ఫూర్తి అయ్యింది. ఆ స్ఫూర్తితో ఈ కథానిక రాశాడు. అలగా జనం, సామాన్య ప్రజలు సాహిత్యంలో పాత్రలుగా ప్రవేశించడానికి ఆ స్ఫూర్తి ద్వారం తెరిచింది. సాహిత్యం ప్రజాస్వామీకరించబడడానికి ఆ స్ఫూర్తి తలుపులు తెరిచింది. ఒక అనుభవాత్మక ప్రగతిశీల అభివృద్ధికి ఎంత శక్తి ఉంటుందో, ఈ స్ఫూర్తి నిరూపిస్తుంది. రావిశాస్త్రి నిరూపించి చూపించాడు. సాహిత్యంలో 'వైవిధ్యత' అనే గుణాత్మక అంశానికి అత్యంత ప్రాధాన్యత రావిశాస్త్రి కథల్లో కనిపిస్తుంది. ఈ 'నల్లమేక' కథ ఒక ప్రయోగం. ఒక నల్లమేక, తోటమాలి, ఎందరో ప్రజలూ పాత్రలుగా ఉంటారు. ఇది పూర్తిగా కాల్పనిక సంఘటన. దాన్ని పూర్తిగా వాస్తవీకరించాడు. ఇది వాస్తవిక సంఘటనే అని అనిపించేలా, కనిపించేలా సృజించాడు. సృజనాత్మక శక్తికి ఈ కథానిక ఒక అద్దం. ఒక మార్గం. పరిసరాల్నీ చుట్టూ ఉన్న జీవితాన్నీ, ప్రజల స్పందననూ వాస్తవికంగా చిత్రించడం వల్ల, ఒక కాల్పనిక సంఘటన, వాస్తవిక సంఘటనగా దర్శనమిస్తుంది. ఒక నల్లమేక తోటచుట్టూ ఉన్న గోడ ఎక్కి, తోటలోని మొక్కల ఆకులను విలాసంగా కులాసాగా కొరుక్కు తింటుంది. తోటమాలి అది గమనించి చడీచప్పుడు లేకుండా దుడ్డు కర్ర పట్టుకొస్తాడు. అది పసిగట్టి, నల్లమేక చెంగున రోడ్డుమీదికి ఉరికింది. నల్లమేక ఉరికినప్పుడే, తోటమాలి పాత చెప్పు కుట్టు తెగింది. దాన్ని చూడ్డానికి రోడ్డుమీద వంగి నిలబడ్డారు. ఓ మోటారు కారు రావడం, డ్రైవరు ముందు అకస్మాత్తుగా నల్లమేక మెరుపులా మెరియడం, వంగున్న తోటమాలి అతని కంట పడకపోవడం, డ్రైవర్ స్టీరింగ్ చట్టుక్కున తిప్పడం, కారు కింద తోటమాలి పడి చచ్చిపోవడం, నల్లమేక బతికిపోవడం, అంతా నిముషాల్లో మెరుపులా జరిగిపోయింది. జనం మూగిపోయారు. ఎవరికి తోచిన మాటలు వారు విషాదంగా ఆశ్చర్యంగా చెప్పుకుంటూ ఉంటారు. ఒక మేకను చావు నుంచి తప్పించబోవడం, ఒక మనిషి చావుకి కారణమైందని ఊరంతా తెలిసిపోయింది. మనిషి పోయినందుకు అందరూ విచారించారు. మేక బతికిపోయి నందుకు మాత్రం ఎవ్వరూ సంతోషించరు. సంఘటన

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in

జరిగినప్పుడు వివిధ వర్గాలకు చెందిన జనం మూగిపోతారు. అలాగే మనిషి చావుకి కారణమైన మేకను చూడ్డానికీ జనం మూగిపోతారు. ఒక సంఘటన పైన జనం ఎవరికి తోచినట్లు వాళ్ళు ఎన్ని విధాలుగా మాట్లాడతారో, ఆ మాటలవల్ల ఆ జనం మనోగతం ఏ విధంగా తెలుస్తుందో, తద్వారా, ఆయా వర్గాల స్వరూప స్వభావాలు ఎలా గుర్తించగలమో – ఆ మనోవిశ్లేషణా విధానం ఈ కథలో ప్రాధాన్యత సంతరించుకుంది. ఉన్నత మధ్యతరగతికి, ఉన్నత వర్గానికీ చెందిన ఇద్దరి సంభాషణతో ఈ కథానికి ముగుస్తుంది.

"మనిషి చచ్చినందుకు విచారిస్తున్నారేగాని, ఈ మేక బతికినందుకు ఒక్క వెధవైనా సంతోషించేడా? ఒకడంటాడు. "అయ్యా! తమకి మేక యెడల ఉండే సానుభూతి మనిషి యెడల ఏలలేదు?" అని ప్రశ్నించి, వెంటనే "మాంచి గమ్మత్తుగా చెప్పేవుస్మా! నాకావిషయం తట్టనేలేదు" అని ఆ రెండోవాడు ప్రశంసిస్తాడు. మాట్లాడు కోవడమే కానీ ఎవరూ చేసింది ఏమీ లేకపోయినప్పటికీ, దిగువ వర్గంలో మనిషి చావుపట్ల ప్రగాఢమైన సానుభూతి, మానవీయ స్పందన కనిపిస్తుంది. ప్రతి విషయాన్నీ మరోకోణం నుంచి కూడా చూడాలనే ఉన్నత వర్గంలోని తెలివితోపాటు, మన బాగూ, మన సుఖం మనం చూసుకుంటూ, చమత్కారంగా చిద్విలాసంగా జీవించాలనే మనోగతం స్పష్టమౌతుంది. ఇది వర్గ స్పృహతో రాసిన కథ కాదు కానీ సామాజిక స్పృహతో రాసిన కథానిక.

ఒక అంశాన్ని రచయిత ఇక్కడ వెలుగులోకి తెస్తాడు. వెలుగులో చూపిస్తాడు. మనిషి చస్తే, మనుషులు – అంటే మానవజాతి– విచారిస్తుంది. జంతుజాతి విచారించదు. ఒక కాకి చస్తే, మనిషి జాతి విచారించదు. కాకిజాతి అంటే పక్షిజాతిలో ఒక సామూహిక శకలం విచారిస్తుంది. ఎందువల్ల? అదే జాతికి చెందిన సమూహాల్లో, శకలాల్లో, ప్రతి జీవిలో, ప్రకృతి సిద్ధమైన సహజమైన ఆ జాతికి సంబంధించిన మానసిక లక్షణాలుంటాయి. మానసిక అనుబంధం ఉంటుంది. కలిసి బతకాలనే ఆకాంక్ష ఉంటుంది. ఇది సకల జీవజాతులకూ సాధారణంగా వర్తిస్తుంది. శాస్త్ర జ్ఞానంతో శాస్త్రీయంగా లోతుగా చర్చించాల్సిన విషయాన్ని రావిశాస్త్రి ఈ కథానికలో వెలుగులోకి తెచ్చారు.

**సామాజిక సంబంధాలు–మత వ్యవస్థ:**

**బుద్బుదం (ఆంధ్రజ్యోతి, వారపత్రిక, నవంబరు, 1968):**

భగవంతునిపై విశ్వాసం ఆధారంగా ఆవిర్భవించిన ఆధ్యాత్మిక లేదా మతతత్త్వం

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

నిజజీవితంలో పనికిరాని పదార్థమని రావిశాస్త్రి ఈ కథలో నిరూపించాడు. అంతేకాకుండా, అది ప్రజలను నిరాధారమైన, నిరుపయోగకరమైన జీవన విధానంలో జీవించేలా చేస్తుందని కూడా చూపించాడు.

నీట్లో లేచిన బుడగ ఎంతో సేపు ఉండదు. బద్దలైపోతుంది. అంటే నీట్లో మళ్ళీ కలిసిపోతుంది. బుడగ నీట్లోంచి లేచింది, నీట్లోనే కలిసిపోయింది. నీరు నీల్లోనే ఉన్నప్పుడు ఈ నీరు పుట్టడం ఏమిటి? ఆ నీరు చావడం ఏమిటి? అందులో అర్థం లేదు. ఆ నీరు ఏవిధంగా అయితే పుట్టలేదో చావలేదో ఆ విధంగానే ఆత్మ పదార్థం అనేది పుట్టదు, చావదు. ఆ విధంగా శాస్త్రులుగారు ఓ సాయంత్రం ఉపదేశించారు. ఆ సభికుల్లో పదేళ్ళ శ్యాంబాబు కూడా ఉన్నాడు. శ్యాంబాబు అయిదో క్లాసు చదివి ఆరో క్లాసులోకి వెళ్ళలేకపోయాడు. తోటి విద్యార్థులు అవమానిస్తారని భయపడి బడికి వెళ్ళడం మానేశాడు. అందువల్ల ప్రతిరోజూ అతను పురాణ శ్రవణానికి వెళుతున్నాడు. అతని అమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. శాస్త్రిగారి ఆఖరి ఉపన్యాసం అయిపోయాక, దేవుని ప్రసాదం తీసుకుని అమ్మకివ్వాలని గబగబ ఇంటి ముఖం పట్టాడు. నీటి బుడగలకి చావు లేనట్లే మనుషులకి కూడా చావుండదని శాస్త్రిగారి ఉపన్యాసం నుంచి గ్రహించిన శ్యాంబాబు, అమ్మ అనారోగ్యం నుంచి కోలుకుని ఆరోగ్యంగా బతుకుతుందనుకుని సంతోషిస్తూ గబగబ ఇంటివైపు నడుస్తాడు. ఇంటి ముందు వీధిలో చాపమీద ఆమె పడుకొనుంది. "ఈత రాని పిల్లల్ని లోతు నీటిలో వదిలేసి నేనిలా శవాన్నయిపోయానే! ఏది దారి, వాళ్ళకేది దారి" అని మూగగా విలపిస్తుంది. ఆమె ముఖం.

"శ్యాంబాబున్నేనొచ్చేనమ్మా! నీ కోసమే పురాణం! నీ కోసమే ప్రసాదం! నీకోసమే దేవుడి అనుగ్రహం! నాక్కాదు నాక్కాదు! అన్నీ నీ కోసమే......" అని శ్యాంబాబు గట్టిగా పెనుబొబ్బలు పెట్టి ఏడ్చేడు. కథ ముగుస్తుంది. శాస్త్రిగారు చెప్పిందంతా అబద్ధమేననీ, చావూ దు:ఖం బాదే నిజమని స్పష్టమౌతుంది.

ఒక వైపు భగవంతుని మీద విశ్వాసం ఆధారంగా ఆవిర్భవించిన ఆధ్యాత్మిక మతతత్త్వాలు అసత్యాలని నిరూపిస్తూనే, మరోవైపు వాటికి ప్రత్యామ్నాయంగా శ్రమ ఆధారంగా విప్లవ తత్త్వాన్ని రావిశాస్త్రి తన కథల్లో ఆవిష్కరించాడు. అటు తత్త్వ రంగాన్నీ, ఇటు సాహిత్యరంగాన్నీ కూడా సారవంతం చేశాడు. బహుముఖ ప్రజ్ఞ ఉన్నవాడు కాబట్టే ఆ విధంగా చేయగలిగాడు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in

భగవంతుడు – మతం – వీటి గురించి చారిత్రకంగా, సామాజికంగా విశ్లేషించి చెప్పుకునే చిన్న ప్రయత్నం చేద్దాం. మానవుడు సదుద్దేశంతో గొప్ప లక్ష్యాలను ఆశించి ఆకాంక్షించి భగవంతుణ్ణి మతాన్ని సృష్టించాడు. మానవుల సమూహాలుగా ఒకేచోట నివాసాలేర్పర్చుకుని స్థిరపడినప్పుడు, పల్లెలు రూపుదిద్దుకున్నప్పుడు, శాంతియుత సామాజిక సక్రమ సహజీవనానికి సహకరించే ప్రవర్తనా నియమావళిగా, భగవతీ భావజాలం, మత భావజాలం సృష్టించబడింది. ఆ లక్ష్యాలను సాధించడంలో ఆ భావజాలం గొప్ప నిర్మాణశీలతను ప్రదర్శించింది. గొప్ప విజయాలను సాధించింది. అయితే, 'రాజ్య వ్యవస్థలు' రూపుదిద్దుకున్నాక, రాజ్యం వాటి శక్తిని గుర్తించి, రాజ్యాధికార ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం ప్రారంభమైంది. ఆ భావజాలాలు రాజ్య భావజాలంలో వ్యవస్థీకృతమైపోతాయి. ప్రజా వ్యతిరేక శక్తిగా, ప్రజా చైతన్య వ్యతిరేక శక్తిగా, ప్రజాశత్రువుగా పరిణామం చెందుతూ వస్తోంది. ఇంకా లోతుగా వెళ్ళి విశ్లేషించుకుంటే, రావిశాస్త్రికి స్పష్టమైన అవగాహన ఉంది. ప్రతి పరిణామానికి ఎక్కడో అక్కడ చోటు కల్పించాడు.

'పిపీలికం' లోని ఇతివృత్తం ఇందులోని ఇతివృత్తం రెండూ ఒకటే. అక్కడ ప్రతీకాత్మకంగా చెప్పడం జరిగింది. ఇక్కడ ప్రత్యక్షంగా చెప్పడం జరిగింది. 'పిపీలీకం'లో లక్షలాది చీమలు సమైక్యంగా తిరుగుబాటు చేయగా రాక్షసాకారం మరణించింది. ఈ కథానికలోని పరిస్థితి వేరు. ఊళ్ళో అందరికీ కనకయ్యకి జరిగిన అన్యాయం తెలిసినప్పటికీ, ఎవరూ కూడా ముందుకు రాకపోవడంలో, కనకయ్య కొడుకు తొమ్మిదేళ్ళవాడు ఒక్కడే రాళ్ళు విసిరి ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. అతడు రాజభటులచేత హత్యచేయబడతాడు. దీన్నుంచి మనం ఏమి తెలుసుకుంటాం. ప్రజల్లో చైతన్యం నెలకొల్పి, పురికొల్పి అధర్మాన్నీ, అన్యాయాన్నీ ఎదిరించి, ధర్మాన్నీ న్యాయాన్నీ నిలబెట్టడం జరగటం లేదని తెలుస్తుంది. ప్రజలు నిస్సహాయులుగా జీవించడానికి అలవాటు పడిపోయారు. వారిలో చైతన్యం తీసుకురావడం, సమైక్య శక్తిగా మల్చడం సంక్లిష్టమైనదిగా, దుర్లభమైనదిగా కనిపించడం వల్లే, వేల సంఖ్యలో మాత్రమే యువకులు ప్రజాయోధులుగా సుశిక్షితులై సాయుధ పోరాట విప్లవాలు నడుపుతున్నారని చారిత్రకంగా, ఈ కథానిక మనల్ని ఎంతగానో ఆలోచింపజేస్తుంది.

**సామాజిక సంబంధాలు – వర్గ వ్యవస్థ:**
**వేతనశర్మ కథ (ఆంధ్రజ్యోతి, వారపత్రిక, మే, 1971):**

ప్రభుత్వోద్యోగులకు నాయకుడైన వేతనశర్మ అనుయాయుల్ని పిలిచి ఈ విధంగా చెప్పాడు. "ప్రజలు వేరు. రాజవర్గం వేరు. రాజవర్గం ప్రజల కష్టాల్ని దోపిడీ చేసి బతుకుతోంది. ఈ దోపిడీ వర్గం మీద తిరుగుబాటు చేసి, వారిని తరిమి పారేసి లేదా అణిచి పారేసి లేదా హతమార్చి

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

పారేసి దోపిడీని రూపుమాపితేనే ప్రజలు బాగుపడతారు తప్ప మరో విధంగా ప్రజలు బాగుపడరు. అదే మనకి మార్కండేయుడు చెప్పిన విషయం". ఆ విధంగా చెప్పి ఈ విధంగా కొనసాగించాడు. "ప్రజలు రాజవర్గం మీద తిరుగుబాటు చేసేరు. మనం కూడా కొంతకొంతగా ఇంతవరకూ ప్రజలకు సాయం చేస్తూ వస్తున్నాం. రాజవర్గం తిరుగుబాటుదార్లని క్రూరంగా భీభత్సవంగా నరికిపారేసి అణిచి పారేస్తోంది. ఈ విషయం గురించి మనం చాటుగా కూర్చోని ఆలోచించాలి...పంటలు పండించేవాళ్ళూ, సంపద సృష్టించేవాళ్ళూ ఎవరూ అంటే – కర్షకులూ, కార్మికులూను. రాజవర్గం వాళ్ళనే దోస్తుంది...మనపనేమిటి? మనం దోపిడీకి సహాయపడుతూ దోపిడీని దగ్గరుండి రాజవర్గం కోసం చేయించి పెడుతున్నాం. వారు మనకి జీతాలు ఇస్తున్నారు...అందువల్ల మనకి వేతనాలు పెరిగి సదుపాయాలు కలిగినట్టయితే మనకు ఏ ఇబ్బంది ఉండదు.....చిత్రహింసల పాలవడం ఎందుకు? తిరుగుబాటులో చేరడం ఎందుకు?....మాకు వేతనాలతోనే సంబంధం ఉంది. కానీ విప్లవాలతో సంబంధం లేదు" అని రాజవర్గానికి చెప్పి మన మేలు గురించి సంప్రదిస్తాను" అని వేతనశర్మ ముగించాడు. అందరి అనుయాయుల అనుమతితో, రాజవర్గంతో సంప్రదించి వేతనశర్మ ఘనవిజయం సాధించాడు. ఎక్కువ జీతాలకోసం సమ్మెలేతప్ప సమసమాజం కోసం విప్లవాలొద్దని ఉద్యోగవర్గం విప్లవానికి వెన్నుపోటు పొడిచి, గాయపరిచి, వేతనమార్గంలోకి వెళ్ళిపోయింది.

ఈ కథానిక మన సాంప్రదాయ కథనరీతిలో రూపుదిద్దుకుంది. నిరాడంబర శైలిలో అతి తేలిగ్గా అర్థమయ్యే విధంగా ఆకట్టుకునేలా రచించబడింది. విప్లవతత్త్వ సారాంశాన్ని మార్కండేయుడు చెప్పినట్లుగా చాలా స్పష్టంగా విశదీకరించడం జరిగింది. వేతనవాదం వల్ల విప్లవం ఏవిధంగా వెన్నుపోటుకి గురయిందో, ఏవిధంగా విప్లవం గాయపడిందో, ఆ పరిణామాన్ని వాస్తవంగా శాస్త్రీయంగా వివరించడం జరిగింది.

రాజవర్గం–పెట్టుబడిదారీ శక్తులూ – ఉన్నత ఉద్యోగవర్గం – ఈ మూడు శక్తులూ రాజ్య భావజాలంలో పరస్పరం సహకరించుకుంటూ రాజ్యాన్నీ నడుపుతాయి. ఆ మూడు శక్తుల సొంత ప్రయోజనాలూ స్వార్థ ప్రయోజనాలూ లక్ష్యంగానే రాజ్య భావజాలం రూపుదిద్దుకుంటుంది. ఆ విధంగా రూపుదిద్దుకున్న రాజ్య భావజాలమే రాజ్యాన్నీ ప్రజల్నీ నడుపుతుంది. అందువల్ల ఈ మూడు శక్తుల్నీ విడివిడిగా చూడాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఈ మూడు శక్తుల మొత్తమే రాజ్యమౌతుంది. రాజ్యాధికారమౌతుంది. పెట్టుబడిదారీ ప్రజాస్వామ్యపు నిర్మాణమే అది. ఇక్కడ మరో వాస్తవం కూడా స్పష్టమౌతుంది. విప్లవం విషయంలో వేతన వాదానికీ, కులవాదాలకీ

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in

మధ్య సారూప్యత ఉంది. ఆ రెండు వర్గాల వాదాలూ దోపిడీ శక్తులకు సహకరిస్తున్నవే. రాజ్యాధికారంలో భాగస్వామ్యం కోరుకుంటూ, తమ వాటాని పొందుతున్నవే. ఈ రెండు వాదాలూ విప్లవానికి వెన్నుపోటు పొడిచి గాయపరుస్తున్నవే. అతికొద్దిమంది స్వార్థశక్తుల ప్రయోజనాలకోసం, ఎందరెందర్నో అందర్నీ దోపిడీకి బలిచేయడమే రెండు రకాల వాదాల్లోనూ జరుగుతుంది.

సమాజాన్నీ, ప్రజాజీవితాన్నీ, అందులో చోటుచేసుకుంటున్న పరిణామాల్నీ శాస్త్రీయంగా పరిశీలించి, ఆ సారాంశాన్ని కథానికలుగా తత్త్వం మార్గంలో చరిత్ర రచనా మార్గంలో రచించిన అరుదైన సృజనాత్మకత రచయిత రావిశాస్త్రి. ఈ కథానిక అన్ని వర్గాల ప్రజల్లోనూ ఓ సంచలనం సృష్టించింది. ఎందరో స్నేహితులు ఈ కథానికవల్ల ఆయనకు దూరమయ్యారు. అయితే రావిశాస్త్రి మాత్రం పీడిత ప్రజలకూ, వారి ఆశయాలకూ, లక్ష్యాలకూ, ఆకాంక్షలకూ దగ్గరయ్యాడు.

**సామాజిక సంబంధాలు–ఇతర సమస్యలు:**
**రవ్వ (ఆంధ్రజ్యోతి, వారపత్రిక, మే, 1970):**

కామయ్య అనే భూకామందు కండల కనకయ్య అనే పేదరైతు కష్టాన్నీ, సాగులోకి తెచ్చిన కొండరాళ్ళ భూమినీ దురాక్రమించుకున్నాడు. ఇదే ఇతివృత్తంతో సాగిన అతి చిన్న కథానిక ఇది.

కండల కనకయ్య అతని అయిదేళ్ళ కొడుకు రవ్వల రాజ బతుకు తెరువులేక విషమ పరిస్థితిలో చిక్కుకుపోయారు. అందువల్ల ఊరు బైటికిపోయి బంగారు కొండ చేరుకున్నారు. రాళ్ళను బద్దలు కొట్టి మూడు సంవత్సరాలు కష్టపడి కొంత నేలను చదునుచేసుకుని తిండి గింజలు పండించారు. కామయ్యకామందు దొంగ కాగితాలు సృష్టించి ఆ భూమి తనదని ఆక్రమించాడు. కండల కనకయ్య న్యాయస్థానంలో వ్యాజ్యం వేశాడు. ఆ ఊళ్ళో ఎవరూ కూడా అతని పక్షాన నిలబడలేదు. వ్యాజ్యంలో కామయ్య నెగ్గేడు. రాజభటులతో భూమి స్వాధీనం చేసుకోడానికి కామయ్య వచ్చాడు. అది అన్యాయం, అధర్మం, దుర్మార్గమని ఊళ్ళో చాలా మంది అనుకున్నారే గానీ ఏ ఒక్కడూ ముందుకి వచ్చి కామయ్యని అడ్డుకోలేదు. తొమ్మిదేళ్ళ రవ్వల రాజా రాళ్ళు విసిరి వాళ్ళని అడ్డుకోగా, రాజభటులు అతణ్ణి చంపి భూమిని కామయ్యకు స్వాధీనం చేశారు.

పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థలో పేదలు దోచుకోబడతారేగానీ, వారికి న్యాయం దొరకదనే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page


DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in

సామాజిక సత్యాన్నీ ఈ కథానిక మరోసారి నిరూపించింది. కథనం ప్రథమ పురుషలో నడిచింది. సాంప్రదాయ మౌఖిక కథన రీతిలో కథనం సాగింది. ఏ విశ్లేషణ అవసరం లేని సరళతా మార్గంలో కథనం నడిచింది.

ఈ కథానికలో ముగింపు 'కొసమలుపు' గా రూపుదిద్దుకుని కథనంలో సంబంధంలేని ఓ ఆలోచన కలిగిస్తుంది. 'ఆ కామయ్య కామందుగారి మునిమనవల,ముని మనవలే ప్రస్తుతం మా జిల్లా అధికార్లంతాను' భూస్వామ్య, పెట్టుబడీదారీ ప్రజాస్వామ్య కుటుంబాల్లోంచే ఉన్నతాధికారులు కూడా రావడం అందరికీ తెలిసిన విషయమే. ఆ వాస్తవాన్నే రావిశాస్త్రి ఈ కథానిక ముగింపులో గుర్తు చేశాడు. సమాజంలో చోటుచేసుకున్న, చోటుచేసుకుంటున్న ప్రతి పరిణామం పట్ల రావిశాస్త్రికి స్పష్టమైన అవగాహన ఉంది. ప్రతి పరిణామానికి ఎక్కడో అక్కడ చోటు కల్పించాడు.

**సామాజిక సంబంధాలు-సారాంశం:-**

రావిశాస్త్రి సమాజాన్నీ, ప్రజా జీవితాన్నీ లోతుగా అధ్యయనం చేసిన గొప్ప రచయిత. సమాజంలో సామరస్య సహజీవనం సాగకుండా ఎన్నో వైరుధ్యాలు ఉన్నాయి. ఆ వైరుధ్యాలను నిజజీవితంలోంచే కథా శిల్పాలుగా రావిశాస్త్రి చిత్రీకరించాడు. సమాజంలోని వైరుధ్యాలకు మూలకారణం వర్గ వ్యవస్థని బలంగా విశ్వసించారు. పెట్టుబడిదారీ వర్గ శ్రమజీవులను, అలగా జనాన్నీ సామాన్య ప్రజలను దోపిడీ చేయడంలోంచే వైరుధ్యాలు ఏర్పడుతున్నాయనీ అనేక కథల్లో నిరూపించాడు. అంతేకాకుండా మతం-వేతన వ్యవస్థ వంటి పరోక్షంగా ఒక వర్గం మరో వర్గాన్నీ దోపిడీ చేయడానికి సహకరిస్తున్నాయనీ అభిప్రాయపడ్డాడు. ఈ వైరుధ్యాలు పోయినప్పుడే సమాజంలో సామరస్య సహజీవనం సాధ్యపడుతుందని నమ్మాడు. దోపిడీ పోవాలంటే వర్గ వ్యవస్థ పోవాలి. వర్గ వ్యవస్థ పోవాలంటే వర్గపోరాట చైతన్యం రావాలి. ఆ విధంగా రావిశ్రాస్తి సాహిత్యానికి దిశానిర్ధేశం చేశాడు. రావిశాస్త్రి సిద్ధాంతాల పట్ల లోతైన అవగాహన ఉన్నప్పటికీ వాటి గురించి ఎక్కడా కూడా సూచించలేదు. వ్యవస్థలోంచి ప్రజాజీవితంలోంచి ఆ సిద్ధాంతాల సారాంశం చూపించాడు. ఆయన కథల్లో పాత్రలన్నీ ప్రజలే, ఆయన కథలన్నీ ప్రజాజీవన కళాఖండాలే. రావిశాస్త్రి సామాజిక జీవితానికి అన్ని కోణాలను పరిశీలించి విమర్శించి నిగ్గు తేల్చి సామాజిక వాస్తవికతను తన కథల్లో ఆవిష్కరించారు.



Cover Page

# INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH

ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:7(3), July: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd July 2023
Publication Date:30th July 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

DOI: http://ijmer.in.doi./2023/12.07.58
www.ijmer.in

సంక్లిష్టమైన విప్లవతత్త్వాన్నీ అతి సరళంగా మనసుని హత్తుకునేలా తనదైన వర్ణనాత్మక అలంకార కవితాత్మక ప్రవాహ వేగ శైలిలో సృజించి, మనల్ని సాహితీ విలువల శిఖరాన్నీ అధిరోహించేలా చేస్తాడు.

కథానిక ముగింపు చాలా అరుదైనదిగా కనిపిస్తుంది. ఎవరి శక్తిమేరకు వాళ్ళు ఇతరులను దోచుకుంటూ, హింసిస్తూ గొలుసుకట్టుగా సాగుతున్న సమాజ గమనాన్ని చూపిస్తూ కథ ముగుస్తుంది. ఆప్తులు మరణించినప్పుడు, ఆ తరువాత కొంతకాలం వారి జ్ఞాపకాలు మనల్ని వెంటాడుతూ మనకు నిద్ర కూడా లేకుండా చేస్తాయి. ఆ విధంగానే ఈ కథానిక చదివాక, జీవన తత్త్వం మనల్ని కదిపి కుదుపుతూ ఉంటుంది.